శ్రీరస్తు.

సంటి- రంగయ్యాకవిచే రచియింపఁబడిన-

శ్రీకన్యకాపరమేశ్వరీదండకము.

దంప్రూరు- వెంకటసుబ్బాశాస్త్రులవారిచేత

పరిష్కరింపఁబడి.

భువనగిరి ॥ రంగయ్యా శెట్టిగారి.

జ్ఞానసూర్యోదయమనే- స్వకీయముద్రాక్ష

రశాలయందచ్చుపూర్పించి.

౧౮౭౪-సం॥ ఫిబ్రవరినెలం తేదిన

ప్రకటింపఁబడియె.

శ్రీరస్తు.

శ్రీకన్యకాపరమేశ్వరీదండకము.

శ్రీమన్మహావాసవాంబాజగన్మోహనాకారబింబా త్రిలోకావలంబా సదాకన్యకాంబా లసచ్చారుహేమాంబరాడంబరా బాలసౌందర్యరత్నాకరీ భూచరీఖేచరీశాంభవీయోగముద్రాన్వితా దేవి యష్టాక్షరీమంత్రరాజస్వరూపీ జగన్మాతయో సత్యసంధా జగత్పూజ్యలీలావతీకన్య పెన్గొండ శ్రీపట్టణాధీశ్వరీ యద్వయా సేవ్య మోక్షప్రదా సాధ్వి రాజద్వివేకామృతా బాలచంద్రాననా రూపలావణ్యతారుణ్యకారుణ్యసంభూతసౌభాగ్యసామ్రాజ్యధౌరేయ లక్ష్మీదయాంభోనిధీ దైవచూడామణీబంధు చింతామణీగోత్రరత్నాధురీణామణీ క్షేమణీ కన్యకాంబా పరాశక్తి సద్భక్తహృత్పద్మభృంగీ సదాభక్తకల్పద్రుమవల్లి మత్తల్లి మదిన్నీదు పాదారవిందంబులున్నమ్మి సాష్టాంగ మర్పింపగా వేర్వేకంచున్ దగన్నీదు హస్తారవిందంబులున్నాదు మస్తంబునం దుంచి రక్షించుమీ నీదు చారిత్రమేనాంధ్రభాషన్ దగన్ బెద్దపూర్వాదండమై యొప్పగా దండకం బిప్పుడున్ జెప్పగా బూనితిన్ శబ్దసాంగత్యముల్ గల్గి నిర్విఘ్నమొందంగను క్కంటికింబట్టివై యొప్పు ముక్కంటిపంతుల్ వెసన్ మెక్కయా వేల్పునుం గొల్చెదన్ దప్పుమాలాలుచున్ మ్రొక్కెదన్ జాలయాయిర్వురున్నాదుహృత్పద్మమందుం బ్రవేశించి యుక్తుల్ దగన్ బల్కగా జేయగా నిట్టులే జెప్పెదన్ - నైమిశారణ్యమందున్న యా వైశ్యమౌనుల్ దగంగూడి మద్వంశయుత్పత్తి శ్రీకన్యకాంబావతారప్రకారంబు లెట్లంచు సంప్రశ్నముంజేయ సాలంకుడన్మౌనివర్యుండు జేసెన్ వైశ్యవంశక్రమంబెట్టులన్నన్ దగన్ బ్రహ్మకుం దక్షిణోరుప్రదేశంబునం దుద్భవంబంది రేభ్యాట పద్నెల్గురుం బూరుషుల్ వామయూరుప్రదేశంబునందట్ల స్త్రీలుద్భవంబంది రాపూరుషుల్ స్త్రీలునుం వారిలో వారె దాంపత్యముల్ బొంది యొప్పారువారెందరోనన్ని గోత్రంబులం బద్మజుండప్పుడే గల్గగా జేసి తాయూరుజుల్ యాఖ్యలుం వైశ్యలంచున్ మరింగొన్ని నామంబులుం గల్గగా జేసి లోకంబులందున్ బ్రసిద్ధంబు బొందింపగా నోపుణ్యులున్నై పుణ్యులుంమీరి భూలోకమందంతటన్ బ్ర

హ్మాయాజ్ఞానుసారంబుగానుండి వారందరుంగూడియోచించి యామధ్యలో కంబునందెన్ని నాళ్లుండినన్నిష్ఫలంబేకదాయంచు ఋష్యాశ్రమంబుల్ దగంజేరి భోగంబులుంమానికాయంబులంశోషణంబందగా ద్వంద్వదుఃఖం బులన్సోర్చి యాధూర్జటిం గూర్చి బల్ నిష్ఠతోడం దపంబుల్ దగంజేసి యాస్వామి సాన్నిధ్యముంజేరగాఁగోరువారిన్ని గావారులంజూచి శంభుండు రక్షించగాఁనిచ్చలోఁగోరి మీయిష్టముల్పేడుడన్నంత దగన్ వారు సాలోక్యసామీప్యముల్ గోరగా దేవదేవుండు వందారుమందారుడౌగుద్రుడుం వారియిష్టంబులం బూర్తిఁనొందించగానంత సంతుష్టులై మించియాదేవుసాన్నిధ్యమందుండగా గొంతకాలంబు నీరీతినిం నాగనాపిష్టుభక్తాగ్రగణ్యుండుయా బ్రహ్మపుత్రుండునౌనారదుండుం దగన్ వచ్చియాశంభునింగాంచి సేవించి కాత్యాయనీ సేవ సేయుంగనందింగోరి యాదేవియున్నట్టి యంతఃపురంబొప్పగాఁబోవుచున్నండ వారించుచున్నట్టి వాణీజ్యులంజూచి మీరల్ దగన్ శంభుకారుణ్యముంబొంది సాలోక్య సామీప్యముల్ జెంది గర్వించియున్నారు మీకింక భూలోక వాసంబు సిద్ధించుగాకంచు శాపంబునున్నిచ్చి యచ్చోటునుం బాసి యాదక్షునిం జేరదక్షుండునున్న ఘ్యార్ఘ్యపాద్యాదులున్నిచ్చి ప్రాంజల్ దగన్ జేసియోనారదానాథకోపాత్ముడ్లనల్లుండ్రనం జూచితే త్వేంపమా వారివృత్తాంతముల్ నేటగా దెల్పువన్నంత నానారదుండుం దగన్ బల్కె నిట్లంచు వారున్న చోట్లెల్ల గన్నానుచన్నానువిన్నాను త్వేవంబుగానుండియున్నారు మాతల్లి దండ్రుల్ దగన్ రానిదేవింతగాకింతకంటెన్ ముదంబైననుం లేదటంచుం దగన్ బల్కె రంచుంగనిందంబల్కె యానారదుండేగగాదక్షుపత్ని మణీభర్త నీక్షించి నీలాగునం బల్కె నేస్త్రీలకున్నత్తవారిండ్లలోనుండు భాగ్యంబులెవ్వైననిస్సారమైయుండు గాతల్లిగారింట్ల లోనుండుసౌఖ్యంబులైనంసుధాకల్పమై యొప్పగా మెప్పగానుండు మీరిప్పుడుం బట్టుపీతాంబరంబుల్ ఝరీచీరలుం గోటుజాల్తారు వస్త్రంబులుంస్వర్ణరత్నాది భూషావిశేషంబులుం గొంచు వారిండ్లకున్నేగి వారిందగన్ దృప్తిబొందించి రమ్మన్న యాదక్షుడుం బోయి దాపుత్రికా తృప్తిబొందించుచుం గౌరవ్య ధాత్రీధరావాసముంజేరి మున్మున్న భూతేశునింగాంచి తాముందు నిల్చున్న భాషింపకున్నం దగన్ బన్నగాధీశ భూషుం విలోకించి భూషించుటల్ మాని దూషించగా గూని ద్వేషంబు రోషంబునుంబొంది ఈభిక్షుగాడె పిశాచాధినాథుండునీగో

స్త్రీహీనుండు నీతల్లిదండ్రుల్ దగ్గ లేని వాడిపుడు భాషించి మన్నించ గానే మిమన్నింపకున్నందగ్గ దానిచేనాకుహీనత్వ మేమంచు కాత్యాయనీవాసమున్ జేరి మానంబునన్ నిల్వగాతండ్రి నిన్ జూచి తాదిగ్గనన్ లేచి పాదంబులుంనంటిసాష్టాంగముల్ జేశి నిల్చున్న యాగౌరి నీక్షించి మాయింట నిల్చున్నపాపంబుసిద్ధించునంచున్ నగరింగొన్ని కాఠిన్య మామాటలుంబల్కి యాచ్చోటతానిల్వకే తేరగా గౌరి తాఖిన్న మైయుండెనంతన్మరింగొన్ని నాళ్లిట్లుపోవంగయాబ్రహ్మపుత్రుండు శ్రీపుండరీకాక్షుభక్తుండు నానారమండేగి దాక్షాయణింజూచి మీతల్లిదండ్రుల్ దగ్గ యాగముంజేయుచున్నారు మీబంధువర్గంబు లల్లుండ్రు కూతుండ్లునుం జేరియున్నారటంచున్ బ్రియంబొప్పగాబల్కి దానేగగానంత కాత్యాయనీదేవియాభర్గున్ సాన్నిధ్యమున్ జేరితత్పాదపద్మంబులం బ్రణమిల్లి దానిన్నపంబొప్ప గావించె హో దేవమాతల్లిదండ్రుల్ మహాసిద్ధితో యజ్ఞమున్ జేయగాబూని నాకంచు నేవింటి మీతో దగ్గ గూడి యజ్ఞంబుజూడంగ బోనిశ్చయంబంది మిమ్మిప్పుడున్ బిల్వగావచ్చితిన్ లెండు లెండంచు ప్రార్థింపనచ్చోటికింబోవగా రీతిగాదింక నీయాసలట్లుండగా పల్కుడంచు నే జెప్పగా నేలపిల్వన్ శునింముంమగాబంచియా వెన్కనీవేగసంతుష్టి నింబొందిరమ్మంచు నీశానుడంబల్కగానంది పై నెక్కి యా దేవితా నేగిదక్షాధ్వరస్థానమున్ జేరి యా హోమకుండంబు చెంతన్ వర్గమొప్పియున్నట్టియాపంబు సామీప్యమందొప్పగా నిల్చి యున్నంతటన్ దల్లిదండ్రుల్లగన్ దోడబుట్టుల్మరిన్ బంధువర్గంబులుంబిల్చిమాటాడకున్నంతగా చింతతో పాదపంకేరుహాంగుష్ఠమున్ ధాత్రిపైవ్రాయుచున్ మించు శోకాగ్ని చేగుందియీదేహమింకేల యీతల్లిదండ్రినిం బంధువర్గంబుపంగూడియుండంగ నేగోరగా నేల నా ప్రాణనాథుండు మున్నొప్పగా జెప్పినచ్చోటికిం బోవరాదంచు యామాటలాలించకేనిట్లు పుట్టింటికిం బోయి నంచాశ చేవచ్చి భంగంబునుంబొందితిం దైవ కారుణ్య మిట్లున్న నేమంచు నాస్వామిపాదారవిందద్వయిం జేరి యేమంచు మన్ బల్కుదుం దేవదేవుం జగన్నాథు కందర్పభస్మావలిప్తాంగుడౌ స్వామి నేలాగునం జూతు నాదేవుకోటీరమందుండు యాగంగన్ జూచి తానవ్వునోయంచు శంకింతునంచాత్మలో నెంచి యోనింగన చ్చోటికిం బోవగా నోప నీయజ్ఞకుండంబులో ప్రజ్వలజ్వాలలం దుమికెద యాజాగ

వేదుంబ్రవేశించియీదేహమాయగ్ని కల్పింతునంచుఁ బాదింజాలరోషం బు విస్తారమై మించగాఁజిత్తమందున్ భవున్ జేర్చి యాయగ్నికుండంబు లోఁజొచ్చి దేహంబు యజ్ఞేశుకల్పించగాఁజూచి యానంది కేశుండు దాఁబో యి కాత్యాయనీదేవి వృత్తాంతమెల్లన్ దగన్ రుద్రుతోఁబల్కనా రుద్రుఁడా జ్యాహుతింమండు వైశ్వానరుంబోలి దీపించి కోపాగ్ని చేఁబుట్టు తాపంబు చే మించు స్వేదంబునన్ వీరభద్రుండగన్ బుట్టగాఁజేయ నావీరభద్రుండు నీ శేషలోకంబులంనీరుగాఁజింతు సప్తాబ్ధులింకింపగాఁ జేతు నన్నిప్పుడున్ బుట్ట గాఁజేయు కార్యంబు లేమన్న దక్షాధ్వరంబున్ బ్రవేశించి నీవిప్డు దాఁదక్షుమున్ జేయుయజ్ఞంబు విఘ్నంబుగావించియాదక్షునింశిక్షింపుంజేసి రమ్మంచు నీశా నుడున్ బల్కఁగాఁ లేచి యావీరభద్రుండు సుంయున్న దక్షుండు దానొప్పఁగాఁ జేయు చున్నట్టియజ్ఞంబులోఁజొచ్చి యాదక్షు శిక్షించి తద్యజ్ఞముం ద్రుంచి చూర్ణమం బుగావించి విఘ్నేశు నింద్రాదులం దూలి పూపించి యుచ్చైశ్రవంబుల్లనింద్రాదిదేవా ఘముల్ సేనలుంగూడి గానాదినింభీతులై పోవఁగా భండనంబొప్పఁగావించి యాభూమిని మోయుచున్నట్టి కూర్మంబు నాగేంద్రుఁడున్ సూకరాధీశు డున్ బ్రమ్మగాబిట్టుగా బెట్టుగా వచ్చునా దేవసేనన్ విదారించి వేదండ తుండం బులంగూల్చి వేవేగ పైమించినాతెంచునా ఘోటకానీకముం ద్రుంచి రథ్యంబు లంగూల్చి వేస్యందనంబుల్ ధరన్వ్రాలఁగాఁజేసియత్యంత ఘోరంబుగా యుద్ధ ముంజేసి తానొక్క వేగంబునన్ వచ్చి కైలాసనాథున్ని రీక్షించి యాబోయియజ్ఞం బు విఘ్నంబుగాఁ జేసి దక్షున్ విదారించి వేవచ్చితంచున్ దగన్ బల్కఁ యావా ర్తఁలాలించి దాక్షాంశుఁడై వేగకోపంబునంబుట్టు తాపంబు చేనైన స్వేదంబు నంబుద్భవుండై నయావీరభద్రుంబ్రగన్ శాంతుఁగావించి నామీఁదచారిత్రమే మన్న దాక్షాయణీదేవి తాపితయుయజ్ఞంబునన్ హోమకుండంబులోఁజొచ్చి యాదేహముంమాని శైలాద్రికిన్ బుత్రియై మేనకాదేవి గర్భంబునన్ బా ర్వతీనామధేయంబునన్ బుట్టి శాంభునింగూర్చి నేమంబుతోడన్ దపంబొ ప్పుగాఁ జేయుచున్నంత నాశర్వుఁడు హోమంబుం జెందగా దేవసంఘంబులుం మానిబృందంబులుంగూడి యాపార్వతీదేవినిం శంభునింగూర్చి పెండ్లొప్పఁగా వింపుచున్నట్టికాలంబులో లోకమందున్న యాబ్రహ్మ సౌఖ్యంబులుంతు త్రి యుల్ శూద్రులే తెంచియా వేడ్కల్ జూచుచుంపగ యావైశ్యులుంరాక తై

లాసమందొప్పగానుండుటల్ జూచిశ్రీశుండుకోపించి యావైశ్యులం జూచి
భూలోకమందుద్భవంబందియుండుండు మీరంచు యానారదుండుఁగాదగమ్ము
న్నెశాపంబుమీకిచ్చి యున్నాడుయాశాపముం ద్రోచుగా రాదుమీరల్ వగ
ల్మానియామధ్యలోకంబులోనుండుడంచొప్పగాబల్కు- యానాతఁలాలిం
చివారందరుంగ్ఖిన్నులై యున్నయావైశ్యసంఘంబులన్నీశుసాన్నిధ్యముం
జేరగాబంచిదోడ్తోడదానేగిముక్కంటితోవారుముంబొందియున్నట్టియా
శాపవృత్తాంతముంజెల్పగాశంకరుండప్డువీరిందగం బ్రార్థనల్సేయగానేల
నేవీరివాంఛల్నిమేషంబులోదప్పి పోజేసెదంజూడు మోపద్మనాభా యటం
చుంగాదగంబల్కిస్వర్గంబులోనుండుయాకామధేన్వామ కర్ణంబునన్ వై
శ్యులంజొచ్చిరమ్మన్న వారందరాలాగునం దూరిరామాయచే ముందుభూ
లోకమందుండునట్లుండగాస్వప్నముల్గన్న యట్లైదగంవారలామధ్య లోకం
బునందుండగాసమ్మతింపంగపంకేజనాభుండుపద్మోద్భవుంజూచి వీరొప్పగా
నుండనిమ్మాపురంబుల్గన్నీవునిర్మాణముం సేయుమన్నంతయాధాతశృం
గారముల్మించగానొప్పగామెప్పగాపట్టణంబుల్పదున్నెన్మిదిం వేగనిర్మిం
చిపేళ్లొప్పగావాటికింజాలగల్పించెనిట్లంచు యా-ధాన్యపట్ణంబునుం- వీరప
ట్ణంబునుం- భీమపట్ణంబు- పాంచాలపట్ణంబునుం - పాలకోల్ - ఘంటసాలం
బు- యావీరనారాయణంబుం - దగంపీరపట్ణంబునుం- డెందలూరుం- శివా
ఖ్యంబ్రసిద్ధింపగంగాంచుపట్ణంబు - నీలాపురిం - జాలహాలాపురిం - వజ్రి
వ్రాలంబు- వేలూరు- వైశాఖపున్పట్టణం - బొప్పుకాళింగపట్ణంబు - పెన్గొం
డ- కాంచీపురంబుంగాదగంజేసి- యావైశ్యులంవాటిలోనుండుడీమీరలంచొ
ప్పగానాజ్ఞగావింపగావారలందుండనాలోకృతత్రేతలుం ద్వాపరంబుంగాజన
న్నంతలోకల్యుగంబందు పెన్గొండపట్ణంబులోకుస్మసెట్టెంచునుంగుస్మగంధీ
యనన్మొప్పునాదంపతుల్జ్ఞాల భాగ్యంబుచేసించి సంతానముం లేకవారొ
ప్పగాదేవతారాధనంబుల్దగం కన్యకాదాన గోదానభూదానముల్సేయుచు
న్నిత్యముంస్నానసంధ్యాద్యనుష్ఠానముల్గ్రించుఁచుం సత్కులాచార్యుడౌభా
స్కరాచార్యవర్యుంగవిలోకించి మాకంటెనిర్భాగ్యులీలోకమందేకడుం లేర
టంచొప్పగాబల్కయావాతఁలాలించియాచార్యవర్యుండుకోటీశ్వరుల్మీరు
మీకీదురాలాపముల్పల్కగాకారణంబేమి మీకేమిటందుక్కపై జెప్పవ

న్నంతలో వారు సంతానముఁ లేని భాగ్యంబును సంపదల్గలగా నేల సంతా
నరాహిత్య సంసారముఁ జేయఁగా నేల సన్యాసముఁ బొందమే లంచు నీవింత
చే చాల సంతాపముఁ బొంది యున్నారమంచొప్పఁగా బెక్కుఁగా వారి దౌచింత
వారించి వేవారి చే పుత్రకామేష్టి సేయింపఁగా నంత శ్రీ వాస వాంబా విరూ
పాక్షులకుఁ బుత్ర కాపుత్రులాకు స్మగంధిల సద్గర్భముఁ మందుద్భవంబందఁగా వా
రలానందముం బొంది ప్రేమంబుతో గొన్ని యబ్దంబులుం బెంచి లోకంబులో
మంచి బుద్ధులఁ గంగల్గు విద్యాభివృద్ధిఁ గదా యంచు పాధ్యాయులం బిల్వగా బం
చి యా పుత్రికా పుత్రులం జాల నపిఁదించి సద్విద్య లన్నేర్పఁడన్నంతలో నొజ్జ
లుం గుజ్జు వేల్పుఁ దగం గూడిఁ యారాధనం బొప్పఁగా వించి దోత్తోడపంచాక్ష
రీ మంత్ర రాజోపదేశంబునుం జేసిః ద్యల్గఁగన్నేర్పఁగా వారు సద్బుద్ధి చే విద్యల
న్నేర్చుఁ చుండం గనక్కాలమం దొప్పఁగా కన్యకా దేఃకిఁ యౌవనం బొప్పి రేవె
ల్గుతో సాటియై మోము చెల్వొందఁగా కోమలంబైన మై చాయ జాంబూనద
చ్ఛాయనున్మించి యొప్పంగ నక్కాలమం దొప్పఁగా విష్ణు వర్ధాఖ్యుఁడఁ రాజ
చంద్రుండు దా రాజమాహేంద్ర పట్టంబును న్నేలుచుఁ రాజరాజై ధరఁ జా
ల పేరొందిశస్త్రాస్త్ర విద్యల్వడిన్నేర్చిఁ శౌర్యం బవార్యంబుగా చాల దీపిం
చి హస్త్యశ్వ పాదాతముల్ స్యందనంబుల్వడిం గూడి రాచాల శస్త్రాస్త్ర
ముల్దాల్చి సీఘ్రంబుగా దేశ దేశంబులం గెల్చుచుం బోయి పెన్గొండ పట్టం
బు చుట్టుం పగఁ దంశునుం నిల్పి యుద్ధంబు సేయంగ దా గోరి యున్నంతనా
వైశ్య పట్టంబునందుండు వారందరుం భీతి చే నుండి యావిష్ణు వర్ధాఖ్య రాజేం
ద్రుతో సంధి గావించి వేకోటి నిష్కంబులుం మంచి రత్నంబులుం మౌక్తికా
హారముల్పట్టు పీతాంబరంబుల్జరీ పాగలపిఁంపగా నంత సంతోషముఁ బొంది
యా రాజు యచోట నొప్పారుచున్నట్టి యాశ్వగే వాలయంబందు గూర్చుఁ
న్న యా రాజ రాజేంద్రునిం జూడఁగా వైశ్య కాంతామణుల్ వచ్చి రందొ
ప్పఁగా వాసవాంబాల సద్దేహ కాంతుల్ నిరీక్షించి రంగొప్ప బంగారముఁ
మించి శృంగారమై యున్న దీ భామ సౌందర్యముఁ జూడఁగా మోహముం
బుట్టె నీ లేమ దా బ్రహ్మ జుం డెట్లు పుట్టించెనో దీని గంభీరముం జూడఁ దంభో
ళిబూను జంభారి సౌధంబునఁ రంగుగా నుండు రంభా సమంబైన దీ చం
ద మీ యండ మే మంచయానందముం గాన మాచంద మామున్న గు మ్మోము

తీరారయంచుఁ గామదిం జాల మోహంబునం బొందగా నంతలో మన్మథుం డేపు
దీపింపగాఁ బుష్పబాణంబులం దాప మొందింప సంతాపముం బొంది యా రా
జు దా నిట్టులంచుం గది న్నెంచెనీ లేమ నా మందిరం బొప్పగాఁ జేరి నాతోడ మా
టాడునో నన్ను మన్నించి నా కోర్కె లీడేర్చునో లేక మోహాబ్ధిలో ముంచునో
నేఁడు నీ బాల పైఁ జాల మోహంబునం జెంది జాలంబునం జిక్కి మీనంబు చం
దంబునం గాను సూనాస్త్ర జాలంబులోఁ జిక్కి తింకెట్టు లే బోవ నంచుం దగన్
మంత్రినిం జేరి తా నిట్టులం జెప్పగా బల్కె నీ రాజబింబాస్య పై మోహముం
బెంచెనీ వేగి యే రీతి నైనం దగం బల్కి యా భామనుం బెండ్లి యా నట్టుగాఁ జేయు
మన్నంత యా మంత్రి వేగంబునం బోయి యా కుసుమ సెట్టిం దగం గాంచి యిట్లం
చు దా పన్నపం బొప్పగాఁ బించెనో వైశ్యవంశాబ్ధి రాకాసుధా ధామ నీ పుత్రికా
రత్నముం దా వివాహంబుగాఁ గోరి యున్నాఁడు మా రాజు నీ భాగ్య మేమంచు వ
ర్ణింపగా నేర్తు నీ ధాత్రి దా నేకచక్రంబుగా నేలు రాజల్లుఁడై నీకు రాజిల్ల
గా గల్గె తొల్లి ముసందేమి పుణ్యంబులుం జేసి యున్నాఁడవో నీవు నే నొప్పగా
నాడు వాక్యంబు లాలించి ప్రత్యుత్తరంబుల్ దగం బల్కుమన్నంత యా సెట్టి చెం
ద్రుండు నుం వైశ్యుం డౌనాడ యేమంచి యా మంత్రితోఁ గూడ నౌనట్టుగాఁ బల్కె
కో మంత్రివర్యా మహాత్మా కృథుర్యా దగం బల్కు మీ రాజుతో నీవు నుం బో
యియిచ్చేము గాకన్న నిచ్చేము గాకింత కంటేమి యుం లేదటంచొప్పగాఁ బ
ల్కిరంచీవు నుం జెప్పు మన్నంత నా వార్త లాలించి యా మంత్రియుం వచ్చి తా
రాజునుం జూచి యా మాటలుం దేటమానట్లుగాఁ దెల్ప గా జేంద్రుఁ డా నంద
ముం జెంది తా సేనతోడం స్వకీయంబునై యొప్పు పట్టంబునై నట్టి యా రాజ
మాహేంద్రముం జేరి దేవేంద్రునిం బోలి శోకంబులం బొంది రాజ్యంబు పా
లించుచున్నండెంకా, లవం బొప్పగా మర్త్యలోకంబునందున్న యా వైశ్య
పట్టంబులం దుండునా యూరి జుల్ యొక్క చో గూడి లోకంబులో త్రి యు
ల్లాపవిత్రుల్ దగన్ వారితో జెప్పి యా శిష్ట సంఘంబులం గూడి నట్లైను గానందగ
గన్ రాజునుం గన్యకారత్నముం నివ్వగా రాదు గాయించు యోచించి మేలెంచి
రా వైశ్యులం దొప్పగా గొన్ని గోత్రోద్భవుల్ బాలుగా రాజుతో సంధి గావించి
యుక్కన్యకా దేవినపిం పలేమన్న మేలౌ దగం దొల్లి శ్రీరామ దూతాంజనే
యుం డుదా రామ కార్యార్థమై వారిధిం దాటి యా రాముముం జేరి హో రా
మహో రామమయించుచున్న యా రామకాంతం దగం గాంచి తా నా ము వార్తలన్ గ

ల్మానగాఁజెప్ప యారాముదుఃఖంబువారించి శ్రీరాము సాన్నిధ్యముంజేరి సం
తుష్టిబొందింపగాలేదె నాలాగె గావింత మా రాజ మాహేంద్రముంబోయి
యారాజుతోసంధిగావించినీవైశ్య సందోహముం సంతసంబొప్పగాఁజేయ
వానంచు వేబోయియాసంధివార్తల్దగన్ రాజుకుంజెప్పి పుష్పంగదానంత
టన్ వారినింబిల్వఁగంపింపగాఁబోయి యారాజు సాన్నిధ్యముంజేరిబల్వాద్రిక
ల్మీరగాఁబల్కె రిట్లంచునో రాజరాజేంద్ర హామాటలాలింపు మీలోకమందే
కడన్ జూడ మేశాస్త్రపంయున్ విచారించినన్ లేదుగా క్షత్రవంశంబుతో వై
శ్యవంశంబుసంబంధమున్ గానమాకన్య మీకియ్యఁగా రానుయల్లైనవంశంబు
నుంభిన్నమౌనంచునా వైశ్యబాలుర్ దగంబల్కఁగా రాజు నాజ్యాహుతింబొం
డునయ్యగ్నియుంబోలికోపించి వేదండ మున్నట్టియాదండనాథున్నిరీక్షించిశీ
ఘ్రంబుగానీవునున్ సేనతోఁగూడి పెన్గొండపట్ణంబుపైకేగి యుల్లోల కల్లోల
ముంజేసియందున్నయా వైశ్యులంగొట్టి వారిండ్లలోనుండు రత్నౌఘముల్లొ
ల్లలుంబోవగాఁజేసి వేస్త్రీలనుంబట్టిబంధించి తెమ్మంచుదానాజ్ఞగావింపగాదం
డనాథుండునున్ సేనలంగూడుచున్ చున్నంతలో వైశ్యపుత్రుల్వెగల్మీరగాదిక్కు
లుంజూచుచున్నేగి పెన్గొండయుంజొచ్చి యందున్నయా వైశ్యసంఘంబుకా
వార్తలుం దెల్పగావారలత్యంతఖేదంబులం బొందవే వారిలోనొక్కఁగో
త్రోద్భవుండైన యాకుసుమసెట్టిట్లుగామీరు ఖేదంబులం బొందగా నేలనో
హోహో హరిశ్చంద్రుడున్ నైషధుండున్ దగన్ బాండురాజాత్మజుల్ స్త్రీల
తోఁగూడికాంతారముల్జొచ్చికష్టంబులంబొందరేమున్ను నాలాగు నన్నుంద
మంచున్ దగన్ బల్కనామాటలాలించి వేరొక్కగోత్రోద్భవుండప్డు దానిట్టు
లంచొప్పగాబల్కెనారాజు సేనాసమూహంబుతోవచ్చి నీపట్ణంబాక్రమిం
పంగవేకోటవాకిళ్లనున్ మూసిబంధించి శీఘ్రంబుగాకోత్తళాలెక్కి యా
ఘాటముల్ సేయగారాజునుంబారిపోఁజేదిగుల్జెంది మీరందఱుంగుందగా
నేలయంచొప్పగాఁబల్కనామాటకత్యంతహర్షంబునుంజెంది యాపట్ణం
బంతనన్నున్ననారెల్లనుంఘుల్లునంనప్పగా నంతనాతండు నాలాగు గాకున్న
శీఘ్రంబుగావీరకాల్వీరగుంపుల్మురిన్ యద్ధ శే శేరు గుండుల్దగన్ రాజ
సేనాసమూహంబుపైవేగవైవం, నా సేనలుంగూలవే భూమిపై యింతమా
త్రంబుకైకోచలైపారిపోనేల నప్పంతనా బిట్ల గోత్రోద్భవుండైనపల్లయ్య

నెట్టిట్టులంచుఁ దగఁ బల్కెఁ నీవట్టిటాటోటులంబోవునే రాజసేనా సమూ
హంబులీమాటలింకేలనీలోకమందుఁ దగఁ గీర్తిఁ నింబొందగా గోరు వారం
దఱుంగూడియేబల్కఁ నట్లొప్ప గా జేయ నౌ నింకలోకంబులో జంతుజాలంబు
లుంబుట్టుటల్ జచ్చుటల్గూచియుమ్మానవుండొప్ప గా జింతనుంబొంద గా నేల
లోకుల్విలోకింపగా భాగ్యసంయుక్తి చేనొప్పునీ మందిరంబుల్గనన్విడ్చి వేమో
హజాలంబులంద్రెంచి దేహంబులంత్యాగము ల్జేసికీర్తుల్గంబొంద మేలౌను
నీకాయముల్పాప్రియముల్బంపదల్నిత్యమంచెప్పుడుఁ నమ్మగా రాదు వేజుంచు
చుండంగ దామాయమైపోవునీ మాయిలోజిక్కగా నేలనన్మాటలాయూరుజు
ల్విన్నవారైవగల్మీరి ఘోషింపనా ఘోషమూ వాపవాం బప్పడాలించితాది
వ్యదృష్టిన్నిరీక్షించి శీఘ్రంబుగా వైశ్యులంజేరి వారల్విసంబల్కె నిట్లంచునా
దైవకృత్యంబుదప్పింపగారాదుగా పూర్వ జన్మంబులంజేసియున్నట్టికర్మం
బులుంబోవునేయూరకే లాగునన్ యోచనల్సేయగా నేల వేరొక్కనిందూరు
నిందింపగా నేల వేయగ్ని కుండంబులంజాలనిర్మింపుడన్మాటలా భాస్కరా
చార్యుడాలించిమిన్నన్విలోకించియా వైశ్యులంజూచిమానంబులంబొందిస
త్కీర్తిఁ నింగోరువారందరీకార్యమందొప్పగా గట్టనౌ కంకణంబుల్గఁ నిట్టికా
ర్యంబులే మొప్ప గా జేయగా జాలమన్వారు శీఘ్రంబు సంభ్రష్టులై పొందు
వే వేగనంచొప్పగా సత్కులాచార్యుడుంబల్కగా వారిలో కొందరత్యంతకం
తందగన్ గుందియుచ్చోటికిన్ రాజురానేలయీకన్యకన్ గోరగా నేలయీక
న్యకై చాలయున్నట్టివారందఱుంయగ్ని కుండంబులంగూలగా నేలనీయూరు
గానన్న వేరొక్క యూరాయనుండంగ మీకొప్పనీ దారపుత్రాములంబాసిపో
నేలనంచుఁ దగన్ బల్కఁ చుఁ లేని వే వెళ్లుచుం రండురండంచు వారా ఘ్రులం
బిచ్చ చుఁ సంమలంగొంచులందిడ్డివాకిళ్లలోదూరి పారంగయా పొట్టినెట్టొ
క్కడాదిక్కులో పొట్టయుంబట్టకా పట్టులోనుండ వారందఱుంజుట్టిపట్టిద్వగాప
క్కలుంపక్కలుండొక్కలున్వ్రక్కలై రక్తముల్గార గా దైవమూనాఖ దిక్కె
వ్వరింకంచునచ్చోవడింబోలుచుఁ చున్నండనీలాగునానూట పన్నెండుగో
త్రాలవారంవరాత్రోవలంబోపగా భాస్కరాచార్యులున్నిల్చియున్నట్టిగో
త్రంబులన్ లెక్క గావించియాకన్యకాదేవితో నూటయిబ్బంద్రుగోత్రంబు
లన్ వారునుంనిల్వ దానన్నికుండంబులంద్రవ్వ పెక్కండ్రునయ్యె పనుల్సం
ఘటింపంనియోగించి వేగంబుగా బారు గుండంబులంద్రవ్వ సంధర్పణం

బులున్నించినియాయగ్నికుండంబులందొప్పగానగ్నినింమండగాజేయనయ్యా
గ్నితత్కాలగంధవాహుండుప్రేరేపగానంతుచున్నుండెగుండంబులందంతలో
నూటయిబ్బదిగోత్రంబులంవారుదామేంచిత్తంబులం మంగళస్నానము
ల్జేసిదేదీప్యమానంబులైయొప్పునద్రత్న భూషావిశేషంబులుం దాల్చిశ్రీ
గంధముల్పూసివేమల్లెలుం మొల్లలుంలోనుగాగల్గు పూదండలుంజుట్టికేళీవి
లాసంబుగాపట్టుపుట్టంబులుంగట్టిమేళంబుతాళంబుఢంకానగారాతుత్తారా
మృదంగాదులుంలోనుగాగల్గు నానాంచవాద్యధ్వనుల్మీరసంగీతముల్గాయకు
ల్పాడుచున్గూడగాపట్టముల్నాట్యభాజాలల్లోనుత్సవంబుల్మహావేడుకల్మీ
రగాజేసిభూదానగోదానముల్పాతిగాగల్గుదానంబులుంజేయుచున్దేవదే
వుంశుపందారుమందారుదైవమ్మయాపార్వతీజానికిన్ మ్రొక్కియాయ
గ్నికుండంబులం మూడుమార్గ్లుగంజుట్టిశీఘ్రంబునన్వచ్చియాహవ్యవా
హున్నిరీక్షించిదండంబులప్పింవిమెల్లంచలున్నెక్కినిల్చున్నయావైశ్యులం
వారిభార్యాసమూహంబులంజూచియక్కన్యంజూడమధ్యాబ్జజుండోడిగ
న్పటైనప్పట్టునంబ్రహ్మరుద్రాదినారాయణుల్వారిభార్యల్పులాగాతిముఖ్యా
ష్టదిక్పాలకుల్ యక్షగంధర్వులుంచేవమానంబులంనెక్కియాకాశమార్గం
బునన్వచ్చిపెన్గొండనున్నట్టియావైశ్యులున్నగ్నిలోజొచ్చుటల్జూచికాంక్ష్యా
మునుంబొందిచోద్యంబుగాజూచుచుండంగనాబాలరోషంబునన్మించియాశిష్టు
వర్ధనక్ష్యుడీలాగునన్వైశ్యవంశంబులంనగ్నికుండంబులంనున్ప్రవేశింప
గాజేసెదానిప్పురంబంతుకాలూనినేనిప్పుగాలేక శిష్టంబునుంగన్నమెచ
చ్చుగాకంచుశాపంబునున్నిచ్చివేగంబుగాపద్మజుంవేడియోదేవయావైశ్య
వంశంబులంబుట్టిపెంపొందుయాకన్యకారత్నముల్గ్రంచినూనంబులైనట్టి
సౌందర్యముల్గల్గగాజేసియొల్లప్పుడున్వారికిన్సంపదల్గల్గిరద్ధిల్లగాజేయుమీ
య్యుంచుప్రార్థింపమిన్నన్నపిలోకించిజేజేలకున్మ్రొక్కితానగ్నికుండంబు
లోజొచ్చినక్కాలమందొప్పగాయూరుజుణ్వగ్నికుండంబులంనున్ప్రవేశిం
చగానగ్నియున్జల్లనైయుండెనక్కుండముల్యూపసౌఖ్యంబులుంబొంది
మంగళాంతమత్సాంగ్యదులావారిచారంబులుం గ్లక్షితోదకంబుల్గన్ యుండుట
ల్జూచియావైశ్యులయ్యగ్నిదేవుండగన్జూచిప్రార్థించిరోదేవమాకీతున్

౦మాయగా జేసియాలాగునన్ నుండుటల్ న్యాయమా వేగ భస్మంబులౌన
ట్లుగా జేయుమంచున్ మహాభక్తితో నమ్ములై వేడనక్కాలమం దేరికింగానరా
కుండనయ్యగ్ని దేవుండు నా పద్మజుంగాంచియాకారణం బేమియన్నంతనా
బ్రహ్మతత్పూర్వవృత్తాంతమిట్లొప్పగా జెప్పెమున్ సోమకాంతుండనానొప్పు
ము తేంశుడున్ పుత్రులన్ న్యూర్వరన్ నెక్క పుత్రింధరన్ గాంచెనందొప్ప
గా వాసవేత్రాభిధానంబునన్నిం చుయాకన్యకారత్నమున్ బాధయైచాల
సౌందర్యమున్ గ్గి వేనాటిబోటుల్గనుంగొల్వ కేళీవనంబందు నన్నాడుచున్నం
డనాతోటకుంజిత్రకంఠుండనానొప్పగంధర్వరాజొక్కడున్ వచ్చి యక్కన్య
గ్ గాని చాతుర్యలీలావిలాసంబులుం జూచి దానిట్టికాంతామణింగానసెందం
దు మోహంబునం జెంది యిట్లందుభావించె నీకన్యకం బొందలేకున్న నీమోహ
తాపంబునా కెట్లుగాదీరు నీలేమనుం నేనెడంబాయలేనంచు యాభామవె
న్వెంటదానేగియాకాంతనం డింపగన్ గాంచియాకన్యక న్వేడగానిట్టి దన్
బొమ్మటంచొప్పగా బల్కి వహ్నిగుద్రిప్పించి నేనిప్పు నాట్యమాడించి యాచి
త్రకంఠుండు కామానలజ్వాలలం గ్రాగి వెన్నంగి యిట్లంచు తాశాపమున్నిచ్చె మీ
పుత్రి కాపుత్రులుం మీరుభూలోకమందున్ దనర్ వైశ్యవంశంబులం మానవా
కారముల్పొందిజన్మించియా మీరటన్ గొంతకాలంబు పోనగ్ని కుండంబు
లం భస్మమైపోదురీశాపమున్ దప్పదంచున్ పినంబల్క నాలోన నాసోమకాం
తుండు దా చిత్రకంఠున్నిరీక్షించి వేగ త్వమాలోకంబులో నెప్పుడన్ రాజవై పుట్టి
ప్రజాపాలనంబొప్పగా జేయుకాలంబునన్ వేగమోహంబు చేజార గా నిట్టి తా
పంబునం జత్తువీమాటయున్ దప్పదంచున్ దగన్ మాకు శాపంబు నంజాలగా
నిచ్చె నా చిత్రకంఠుండు దా రాజమాహేంద్రమన్ పట్టణంబందు మన్ విష్ణువర్ధా
ఖ్య చేమింపజన్మించె నా సోమకాంతుండు తద్భార్యయుం కుసుమ సెట్టెంచనుం
కుసుమగంధీయనం బుట్టిగం వాసవేత్రాభిధానంబు చేనొప్పి యున్నట్టి యాక
న్య దా వాసవాంబై భువింబుట్టెనం చొప్పగాపూర్వవృత్తాంతమీ యగ్నితో
బ్రహ్మయుం జెప్పనయ్యగ్ని దేవుండుయాలించి గుండంబులం దాపముల్లల్ల
గా జేసిమిన్నంటుమంటల్లగంగల్లగా జేసి యా వైశ్యవంశంబులం భస్మముల్చే
యుగా నాకలోకంబునందుండు యా దేవతౌఘంబులుం బుష్పవర్షంబున
నింపగా నాటయిబ్బొంద్రుగోత్రంబులం వారినుం దివ్యదేహంబులుం

ధాత్రిన్ వే దేవయానంబులన్నెక్కి రంభాది దేవాంగనల్ వేడ్క నాడంగ గంధ
ర్వముఖ్యుల్ సగర్వ గానముల్ సేయగా కైలాసమందొప్పగా శంభుసాన్నిధ్యమున్ జేరి
కావాసవాంబాభిధానంబునన్ గాంచు యా కన్యకాదేవి చిద్రూపియై దేవసం
స్తూయమానాత్మ చారిత్రయై వైశ్యవంశంబులుం గొల్వగా వారికిం జాలవం
శాభివృద్ధై వంబునై పూజలం బొందుచున్నట్టి ఆ తత్కాలమందొప్పగా విష్ణువర్ధ
నాఖ్యుడన్ రాజు పెన్గొండకుం బోవనుద్యుక్తుడై యుండి యా రాత్రి నిద్రింపగా
నిద్రలో చాలభీతిన్ దగన్ బొందగా భీకరాకారమై యొక్క భూతంబు హస్తం
బునం దండమున్ బూని దన్నొప్పగా మోదిరక్తంబులుం గారుచున్నండున
ట్లొప్పనొప్పించుచున్నట్లుగా స్వప్నముం గాంచి యా వేకువన్ లేచి సైన్యంబు
లం గూడి పెన్గొండయుం జేరి దాపుస్థపై నెక్కి యా వీధిలో వచ్చుచున్నండ
గా రాజు శిరంబు వేభిన్నమై గూలుటన్ జూచి యా రాజభృత్యుల్ దిగుల్జెంది వే
పల్లకిన్నుంచి యా రాజ పీనుంగునుం రాజమహేంద్రమున్ జేర్పగా రాజపు
త్రుండు నా రాజరాజేంద్రుడున్ దండ్రికిన్ నొప్పగా నగ్ని సంస్కారముం జేసి
యామీదటన్ పైతృకాది క్రియల్ జేసియున్నంతటన్ దేశదేశంబులందుండు
రాజాధిరాజుల్ దగన్ గూడి యా రాజుకుం బట్టముం గట్ట భూపాలకుండై ప్రజా
పాలనంబొప్పగా జేయుచున్నండిదానొక్కనాడొప్ప పెన్గొండకున్ వచ్చి యా
వైశ్యసంఘంబులం వేగ రావించి మర్యాదలుం మీరగా జేసి చూచోనియో
గించి మన్నించి తా వారితో నిట్లుగా బల్కె మా తండ్రిమున్ జేసియున్నట్టి దు
ర్మార్గ వృత్తుల్మదిన్ మీరలున్ నెంచగా వద్దు మా తండ్రి దూషించగా వద్ద
టం చొప్పసన్మానముల్ జేసి యవ్వాసవాంబానుజుండౌ విరూపాక్షునిం బిల్వ
గా బంచి యా వైశ్యపట్టణంబులం దొప్పగానుండు కోమట్లకెల్లం ప్రగన్ సెట్టిపట్టం
బునుం గట్టి యాతండు లోకంబులో వైశ్య వర్గంబుకెల్లం దగన్ సెట్టియం
చొప్పగా చాటగా బంచెనం దొప్పగా నూట యిబ్బంద్రు గోత్రంబులం
దొక్క గోత్రంబుకున్ సంకుతేదయ్యె నూటొక్క గోత్రంబులం వారునుం గా
శికిం బోవగా రాజు చే నాజ్ఞయుం జెంది ముందగ్ని కుండంబులం భస్మమైనట్టి
యా వైశ్య సంఘంబు నస్థుల్ దగం గొంచు వే కాశికిం జేరి కాశీపురాధీశుడౌ
విశ్వనాథున్నిరీక్షించి యా యన్నపూర్ణాన్విశాలాక్షి నా డుంఢిరాజాధిపా సాష్టాంగదం
డ ప్రణామంబులుం జేసి యా గంగయందస్థులం గల్పి స్నానంబులుం జేసి యం

[illegible] జేసి [illegible] దొ[illegible] పిత్రులం గూర్చి పిండ[illegible]దానంబు
లుం [illegible] నా[illegible] దానంబులుం ధర్మముల్ జే[illegible]
[illegible] లోనుంది [illegible] లింగంబులం [illegible]
[illegible] వచ్చుచున్న [illegible]
[illegible] పచ్చు[illegible] దహంబులం [illegible] బులుం
[illegible] లేక యాపల్లెలం దుంప జంగాల [illegible]
[illegible] వారిం [illegible] ముల్ సేయుగా మెచ్చి యావైశ్యులుం
[illegible] పమా [illegible] యుండుం
[illegible] నుం వారికిం [illegible] గోత్రో ద్భవుల్ [illegible]
[illegible] బునుం జేరి [illegible] సేనాలు
లుం [illegible] మెప్పుగా [illegible] లేక [illegible] ప్రతిష్ఠిం
[illegible] నాం [illegible]
[illegible] జేయుచున్నం [illegible] కన్య [illegible]
[illegible] దేశ దేశం [illegible] చెన్న పట్టంబునకా వైశ్య [illegible]
బుల [illegible] జేసి యా వైశ్యు లు
[illegible] చున్నందు [illegible] సంబులం ద్భ [illegible]
[illegible] చెందగా [illegible] మెప్పి
[illegible] రంబు
[illegible] పతంబుసం దొప్పగు [illegible]
[illegible] బునం జా[illegible] గోత్రోద్భవులై [illegible] బులుం
[illegible] గోత్ర [illegible] మించు [illegible] ద్భవుల్
ము [illegible] ధర్మమా [illegible] వృద్ధి నొందింపగా జేసి [illegible]
[illegible] తో విగ్రహంబొప్పగా [illegible]
ప్రసింవొ[illegible] సంప్రోక్షణంబుగా [illegible] జేసి [illegible]
[illegible] మలం [illegible] పీతాంబరం బొప్పగాగట్టి
[illegible] సూర్య మాణిక్య [illegible] లంకృతం జేసి [illegible]
[illegible] సప్తరగ్గా జేసియత్యంత [illegible]
[illegible] జాలం [illegible]

శ్రీకన్యకాపరమేశ్వరీదండకము

సర్వాంగదీపంబులం జాలగావించి [illegible] యన్నం బునై
[illegible] పర్యాయ [illegible]
[illegible]
[illegible] సంగీత నాదంబులు [illegible] మహా [illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible] గంధమా [illegible] చేయు
[illegible]
[illegible] జాలతిం [illegible]
[illegible]
[illegible]
[illegible] శ్రీకన్య [illegible] దేవి [illegible]
[illegible] నీవు [illegible]
[illegible] దేవి [illegible]
[illegible]
[illegible]
[illegible] శ్రీ వేంకట [illegible]
[illegible]
[illegible] రంగయ్య [illegible] శ్రీకన్యకాం [illegible]
[illegible] దేవి [illegible]

శ్రీకన్యకాపరమేశ్వరీదండకము.

మంగళాశాసనము